# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY


### తిరుమలలో దాతలకు సంవత్సరానికి మూడు వీఐపీ బ్రేక్ దర్శనాలు

తిరుమల : ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ (జనరల్) దర్శనాలను ఇవ్వాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. 2008లో టీటీడీ సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్ఠంగా 5గురు కుటుంబ సభ్యులకు సంవత్సరానికి 3 రోజులు వీఐపీ బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతి ఇవ్వాలని, రూ. 2,500 టారిఫ్‌లో సంవత్సరానికి 3 రోజులు వసతి , సంవత్సరానికి ఒకసారి 20 చిన్న లడ్డూలు ప్రసాదంగా అందించాలని నిర్ణయించింది.







PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  ఆదివారం 08-12-2024  సంపుటి : 06  సంచిక : 68  పేజీలు : 8  వెల : రూ 3-00


## విద్యామిట్లు కావవి.. దగా మిట్లు : మాజీ మంత్రి నాగార్జున



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమయ్యిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు మేరుగ నాగార్జున ఆరోపించారు. శనివారం తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యామిట్లనుదగా మిట్లుగా అభివర్ణించారు. వైసీపీ హయాంలో విద్యా క్యాలెండర్ ప్రకారం ఫీజులు(ఈవవబ) అందేవని పేర్కొన్నారు. రూ. 72వేల కోట్లు కేటాయించి విద్యారంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ్డాయని వెల్లడించారు. ప్రభుత్వం రూ. 3,900 కోట్ల బకాయిలను విడుదల చేయడం లేదని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం పెడితే చంద్రబాబు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని , ప్రభుత్వ కుట్రలకు విద్యారంగం పూర్తిగా నాశనమైందని విమర్శించారు. ఉన్నత విద్యామండలిలలో ఇరవై మంది వైస్ ఛాన్స్‌లర్లను బెదిరించి రాజీనామాలు చేయించి ఇప్పటి వరకు ఎవరినీ కూడా భర్తీ చేయలేదని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను కాకుండా ప్రైవేట్ పాఠశాలు అభివృద్ధి చెందాలనే కుట్రతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులున్నాయని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని వర్సిటీలకు వైస్ ఛాన్స్‌లర్‌ను ఎందుకు నియమించడం లేదని దుయ్యబట్టారు.

## పిల్లల చదువు, అలవాట్లపై తల్లిదండ్రులు దృష్టిని సారించాలి : చంద్రబాబు



అమరావతి : విద్యార్థి దశ అత్యంత కీలకమని, ఈ వయస్సులో పిల్లల చదువులు, అలవాట్లపై తల్లిదండ్రులు కన్నేసి ఉంచాలని ఏపీ సీఎం చంద్రబాబు తల్లిదండ్రులకు సూచించారు. ఏపీ వ్యాప్తంగా శనివారం మెగా పేరెంట్స్ ? టీచర్స్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాపట్ల జిల్లాలో, కడప జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మానవ సంబంధాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ నుంచి విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. కొందరు డ్రగ్స్‌ను కూరగాయ పంటలా సాగు చేస్తున్నారని, ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థ ద్వారా డ్రగ్స్ రక్కసిని ఖచ్చితంగా అణిచివేస్తామన్నారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలని, మీ పనుల్లో మీరుండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : పవన్‌కల్యాణ్
ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. చదువుకోవడం ఉద్యోగం, ఆస్తులు పెంచుకోవడానికి కాదని జ్ఞానం పెంచుకోవడానికని అన్నారు. ప్రతి ఒక్కరిలో జాతీయభావం కలిగి ఉండాలని సూచించారు. పిల్లలతో చర్చిస్తేనే అన్ని విషయాలు మనకు తెలుస్తాయని, ఎక్కడ తప్పు జరిగినా ముందుగానే చర్చించుకుంటే సమస్యను పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు.

## చంద్రబాబుకు ప్రాణ హాని ఉంది.. టీడీపీ నేత ఆనం వెంకట రమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రాణహాని ఉందని టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో జరిగిన అవినీతి, అరాచకాలను వెలికితీస్తున్నందుకు ఆయనకు వైసీపీ నేతల నుంచి ప్రాణ హాని ఉందని అన్నారు. కాకినాడ సెజ్‌కు సంబంధించి కేవీ రావుతో చంద్రబాబు కుమ్మక్కయ్యారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. కాకినాడ పోర్టులో చంద్రబాబు నిజంగా తప్పు చేసి ఉంటే గత ఐదేళ్లలో ఏం చేశారని విజయసాయి రెడ్డిని ప్రశ్నించారు. నువ్వో పెద్ద బ్రోకర్‌వి అని విమర్శించారు. నీ దగ్గర ఆధారాలు ఉంటే తీసుకుని వచ్చి కేసు పెట్టు.. పోలీసులు విచారణ జరుపుతుందని స్పష్టం చేశారు. మళ్లీ అధికారంలోకి రాగానే చంద్రబాబును జైలుకు పంపిస్తావా అని విజయసాయి రెడ్డిని హెచ్చరిస్తావా అని ఆనం వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతల మాటలు వింటుంటే చంద్రబాబుకు ప్రాణహాని ఉందని భయం వేస్తుందని తెలిపారు. వీళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. జగన్‌కు విజయసాయిరెడ్డి ఒక చెంచా అని విమర్శించారు. ఏ వాల్యుయేషన్‌తో కాకినాడ సెజ్‌లో కేవీ రావు వాటాను ఎకరాకు రూ. 29వేల చొప్పున కొట్టేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. గన్ పెట్టి బెదిరించి కొట్టేసింది నిజం కాదా అని ప్రశ్నించారు

## నిరుద్యోగులకు శిక్షణ పేరిట వేధింపులకు గురిచేసిన ఆర్మీ మాజీ అధికారి అరెస్ట్




అమరావతి : నిరుద్యోగులకు శిక్షణ పేరిట వేధింపులకు గురిచేసిన ఇండియన్ ఆర్మీ కాలింగ్ సెంటర్ నిర్వాహకుడు , మాజీ ఆర్మీ అధికారి బసవ రమణను పోలీసులు అరెస్టు చేశారు. భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ శ్రీకాకుళంతో పాటు పరిసర జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఒక్కొకరి దగ్గర నుంచి రూ. 5-10 లక్షల వరకూ వసూళ్లు చేశాడు. శిక్షణ పేరుతో సెంటర్‌కి వచ్చిన అమ్మాయిల గదుల్లో సీక్రెట్ కెమెరాలు పెట్టి వీడియోలు రికార్డు చేశాడు. వాటిని అడ్డుపెట్టుకుని స్నేహితులతో కలిసి అమ్మాయిలను వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకున్న నలుగురు యువకులు అమ్మాయిల ఇంట్లో విషయాన్ని చెప్పినందుకు వారిని బంధించి చిత్రహింసలకు గురిచేశాడు. వారిని విద్యుత్ తీగలతో విపరీతంగా చితకబాదిన వీడియో వైరల్ కావడంతో బసవ రమణ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకొచ్చాయి. ఈ విషయంపై తీవ్రంగా స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకాకుళం పోలీసులకు విచారణకు ఆదేశించారు. వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని సూచించడంతో ఇండియన్ ఆర్మీ కాలింగ్ సెంటర్‌పై పోలీసులు శనివారం దాడులు చేసి నిర్వాహకుడు బసవ రమణను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేరు చెప్పుకుని బసవ రమణ అనేక దందాలు, అక్రమాలకు పాల్పడినట్లు వైసీపీ ఆరోపించింది. కేంద్రమంత్రి పేరు వాడుకుని షాపింగ్ మాల్స్ బార్లకు వెళ్లి బిల్లులు చెల్లించకుండా బెదిరింపులకు తెగబడ్డాడని , అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## నా చిన్నప్పుడు అలా ఉండేది.. మంత్రి నారా లోకేష్ ఆసక్తికర విషయాలు

బాపట్ల: ఏపీ దేశానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తన చిన్ననాటి పాఠశాల రోజులు ఇప్పుడు గుర్తుకు వచ్చాయని అన్నారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. "మా అమ్మ మా స్కూలు టీచర్ పేరెంట్స్ మీటింగ్‌కు వస్తే నాన్న రాష్ట్రానికే మాష్టారుగా ఉన్నారు. ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో పీటీఎం ఏర్పాటు చేశాం. పిల్లలు ఎక్కడ వెనుకబడి ఉన్నారు, ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు, టీచర్స్ సమీక్షించాలని అన్నారు. పాఠశాలలకు రేటింగ్స్ ఇచ్చాం. ప్రోగ్రెస్ కార్డుతో పాటు హెల్త్ కార్డ్ ఇస్తున్నాం. గతంలోనే స్మార్ట్ క్లాసెస్ తీసుకువచ్చాం. దారి తప్పిన విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నాం. గతంలో పార్టీ రంగులు, రాజకీయ నాయకుల ఫొటోలు ఉండేవి. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. 16300 టీచర్ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేస్తాం. పిల్లలను పిడుగుల్లా తయారు చేస్తాం. అమ్మాయి, అబ్బాయి ఇద్దరిని సమంగా చూడాలి. డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయబోతున్నాం. .ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సూచనలతో నైతిక విలువలపై పాఠాలు తయారు చేయబోతున్నాం. డ్రగ్స్ , గంజాయి వల్ల ఒక తరం నాశనమైంది. ఈగల్ పేరుతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశాం.

## వారం రోజుల్లో టీడీపీలో చేరుతున్నా : వాసిరెడ్డి పద్మ

వైసీపీ నుంచి తప్పుకున్న ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ టీడీపీలో చేరనున్నారు. శనివారం ఆమె పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడారు. మరో వారం రోజుల తరువాత టీడీపీలో



జాయిన్ అవుతానని ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో అప్పటి నుంచి వైసీపీ పార్టీకి పద్మ దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు పార్టీని నడిపించడంలో, పరిపాలన చేయడంలో బాధ్యత లేదని, సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని విమర్శించారు. మరో వైపు వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ఆళ్లనాని కూడా టీడీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణుల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో టీడీపీ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది. ఆళ్లనానిని తీసుకుంటే జరుగబోయే పరిణామాల గురించి వాకబు చేస్తోంది. ఆళ్లనానిని వ్యతిరేకిస్తున్న వారిని బుజ్జగించే పనులను నియోజకవర్గానికి చెందిన కీలక నేతకు బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు శాంతిస్తే ఆళ్లనాని రాక సులభతరం అవుతుందని భావిస్తున్నారు.

## అనాడు జగన్ అమ్ముడుపోతే.. ఈనాడు మీరు అమ్ముడుపోయారా.. చంద్రబాబుపై షర్మిల ఆగ్రహం

అమరావతి : రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హర్షం వ్యక్తం చేశారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ. 1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా




మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు అని కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ షర్మిల నిలదీశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అన్నారని.. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారని అన్నారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారన్నారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారని.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు అని నిలదీశారు. అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని, అధికారం దగ్గర పెట్టుకొని, మౌనంగా ఎందుకు ఉన్నారు అని చంద్రబాబును వైఎస్ షర్మిల నిలదీశారు. అంటే ఆనాడు జగన్ అదానీకి అమ్ముడు పోయారు.. ఇప్పుడు మీరు అమ్ముడు పోయారు అనే కదా అర్థమని ప్రశ్నించారు. మిమ్మల్ని కూడా తక్కెడలో అదానీ నిలబెట్టారు అనే కదా అర్థమని.. చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. అదానీ మిమ్మల్ని కొనకపోతే, అదానీ ఒప్పందాలపై ప్రతిపక్షంలో చేసింది నిజమైన ఉద్యమం అయితే, వెంటనే ౦అః ని మీ పంజరం నుంచి విడుదల చేయాలన్నారు. రూ. 1750 కోట్ల ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్రాక్ విచారణ జరిపించాలని అన్నారు. తక్షణం అదానీతో చేసుకున్న సోలార్ పవర్ డీల్ ను రద్దు చేయాలన్నారు.

## నెల్లూరులో మెగా పీటీఎం.. పాల్గొన్న కోటంరెడ్డి

నెల్లూరు, డిసెంబర్ 7: నగరంలోని కేఎన్‌ఆర్ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలు, టీచర్లు, తల్లిదండ్రులని ఒక దగ్గర కలిపిన లోకేష్ నిర్ణయం అద్భుతమన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో కిందిస్థాయి నేతల నుంచి సీఎం వరకు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. "నేను తొలిసారి ఎమ్మెల్యే అయిన తరువాత ఈ కేఎన్‌ఆర్ స్కూల్‌ను దత్తత తీసుకున్నాను. స్కూల్‌కు ఎంపీ రూ. 3లక్షలు డొనేట్ చేశారు" అని అన్నారు. ఈ ఏడాదిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.



# సంపాదకీయం

ఆదివారం 08-12-2024

## ఏడు లక్షల మంది ఆత్మహత్యలా....

విద్య ఎప్పుడో వ్యాపారంగా మారింది. తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, మంచి ర్యాంకు సాధించాలన్న తల్లిదండ్రుల ఆరాటమే కార్పొరేట్ కాలేజీలకు పెట్టుబడిగా మారింది. విద్యా వ్యాపారాన్ని పెంచి పోషిస్తోంది. ఈ ఇరువురి ఆటలో విద్యార్థులు సమిధలవుతున్నారు. చదువుకునే రోజులు పోయాయి.. చదువుకొనే రోజులు ఎప్పుడో వచ్చాయి. సౌకర్యాలు.. ర్యాంకులు, అనుభవం కలిగిన అధ్యాపకులను సాకుగా చూపి.. ఇష్టానుసారంగా కాలేజీలు ఓపెన్ చేస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. ఇందులో అడ్మిషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నాయి. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ కాలుజీలో చేర్పిస్తే తమ పిల్లల భవిష్యత్ బాగుంటుందని భావిస్తున్నారు. ఇదే ఆరాటాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తమకు పెట్టుబడిగా మార్చుకుంటూ విద్యా వాప్యారాన్ని విస్తరిస్తున్నాయి. అందినకాడికి దోచుకుంటున్నాయి. మరోవైపు ఫీజులు తీసుకున్నాం కాబట్టి విద్యార్థుల సామర్థ్యానికి మించి చదువులపై ఒత్తిడి చేస్తున్నారు. తిట్టడం, కొట్టడం, అవమానించడం లాంటి ఘటనలు నిత్య కృత్యమయ్యాయి. ఇటు తల్లిదండ్రులకు ఏమీ చెప్పుకోలేక.. అటు చదవలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఎక్కువ మంది నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉంటున్నట్లు ఒక పరిశీలనలో తేలింది. గణాంకాల ప్రకారం, చదువుకుంటోన్న విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్య ఉంటుంది. ఈ నగరంలో తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఒంటరిగా జీవించడం అంత తేలికైన విషయం కాదురోజూ కనీసం 13 నుంచి 14 గంటల పాటు చదువుకోవాల్సి ఉంటుంది. టాపర్లతో తీవ్రమైన పోటీ ఉంటుంది. ఇది విద్యార్థులను మరింత ఒత్తిడికి గురి చేస్తుంది. ప్రభుత్వ డేటా ప్రకారం, 2021 ఏడాదిలో భారత్‌లో 13 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2020 గణాంకాలతో పోలిస్తే, ఈ గణాంకాలు 4.5 శాతం ఎక్కువ. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం సుమారు 7 లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు ఉండి చనిపోతున్న వారిలో ఆత్మహత్య నాలుగో ప్రధాన కారణంగా ఉంటోంది. పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక కట్టడి చేయాల్సిన పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారు. బీబీనగర్ మండలం పెద్దపలుగు తండాకు చెందిన భానోత్ తనూష్‌నాయక్ తల్లిదండ్రులు నగరానికి వలస వచ్చారు. కుషాయిగూడలో నివాసం ఉంటున్నారు. అన్నోజిగూడలోని నారాయణ జూనియర్ కలేజీలో తనుష్‌ను ఇంటర్ (ఎంపీసీ) ఫస్ట్ ఇయర్ లో చేర్పించారు. హాస్టల్ బాత్‌రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో విద్యార్థులు తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. సిబ్బంది వెంటనే తనుష్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తనుష్ ఫిట్స్‌తో చనిపోయాడని యాజమాన్యం బుకాయిస్తోంది. ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం చిన్న తండాకు చెందిన ప్రజ్ఞారెడ్డి ప్రగతినగర్‌లోని ఎన్‌ఎస్‌ఆర్ ఇంపల్స్ ఐఐటీ గల్స్ క్యాంపస్‌లో ఎంపీసీ సెకండియర్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. సోమవారం ఉదయం 9:30 గంటలకు తాను ఉంటున్న హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉ రేసుకుంది. యాజమాన్యం విషయం దాచి మతదేహాన్ని హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించింది. ప్రజ్ఞారెడ్డి మతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుందా లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా కోదాడలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో అసోం రాష్ట్రానికి చెందిన నర్గీస్ పర్వీన్ బీఎస్సీ సెకండియర్ చదువుతోంది. కాలేజీ ఫీజు చెల్లింపు ఆలస్యమైంది. దీంతో యాజమాన్యం విద్యార్థినిపై ఫీజు కోసం ఒత్తిడి చేసింది. దీంతోకాలేజీ హాస్టల్‌లోని తన గదిలో శానిటైజర్ తాగింది. గమనించిన సహచర విద్యార్థులు సూర్యపేట ఆస్పత్రికి తరలించగా కోలుకుంటోంది. స్మార్ట్‌ఫోన్లు ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంటున్నాయి. కొంతమంది పిల్లలు వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇంటర్నెట్‌కు బానిసలుగా మారుతున్నారు. దీని వల్ల, కొందరు క్లాస్‌లకు బంక్ కొడుతున్నారు. దీంతో ఇతర పిల్లలతో పోలిస్తే వెనుకబడి పోతున్నారు. పిల్లలు వెనుకబడిపోయినప్పుడు డిప్రెషన్‌లో కూరుకుపోతున్నారు. ఆ తర్వాత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇక్కడ కోచింగ్ చాలా వేగంగా ఇస్తారు. ఒకవేళ ఒకటి లేదా రెండు మూడు రోజులు క్లాస్‌లకు వెళ్లకపోయినా, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లు చెబుతున్న పాఠాలను వారు అందుకోలేకపోతారు." సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు. 200 నుంచి 300 వరకు విద్యార్థులున్న క్లాస్‌లు ఒకసారి వెనుకబడితే, ఆ సిలంబస్‌ను అందుకోవడం అంత తేలికైన విషయం కాదు. దీంతో మానసిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోతుంది.

ఈ ప్రభావం టెస్ట్‌లపై కనిపిస్తోంది. ఇది విద్యార్థులలో మరింత ఒత్తిడిని పెంచుతోంది. నిపుణలు చెబుతున్న ప్రకారం, కోటాలో చదువుకుంటోన్న చాలా మంది విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్యలో ఉంటుంది. వారి జీవితాల్లో ఇది చాలా కీలకమైన సమయం. కానీ, వాస్తవంగా వారింకా పిల్లలే. పిల్లలు ఇక్కడికి వచ్చే సమయం, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందే దశ. హార్మోనల్ మార్పులు కూడా అప్పుడే వస్తాయి" అని డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు. పిల్లల మనస్సులో ఏముందో తల్లిదండ్రులు తెలుసుకుంటూ ఉండాలి.

## డోన్ కు కేంద్రీయ విద్యాలయం మంజూరు

### - - - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07–కేంద్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ కేంద్రీయ విద్యాలయంలో సీ బీ ఎస్ ఈ సిలబస్ ను బోధిస్తారని శబరి వివరించారు. ఈ విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 50 శాతం సీట్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 25 శాతం, ఎస్ సీ, ఎస్ టీ, బీసీ, మైనారటీ, ఆర్ధికంగా వెనుకబడ్డ వారి పిల్లలు చదువుకునేందుకు 25 శాతం సీట్లు కేటాయిస్తారని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 27 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా, ఆంధ్రప్రదేశ్ కు 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా అందులో నంద్యాల జిల్లా డోన్ పట్టణంకు కేంద్రం కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం సంతోషంగా ఉందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కేంద్రీయ విద్యాలయం వల్ల ప్రతి ఏటా నంద్యాల జిల్లా విద్యార్థులు 960 మంది సెంట్రల్ సిలబస్ తో చదువుకునే అవకాశం ఉందని, 63 మందికి ఉద్యోగాలు వస్తాయని ఇంత మంచి అవకాశం డోన్ పట్టణానికి కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు నంద్యాల జిల్లా ప్రజలతరుపున ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## పూర్వ విద్యార్థులతో కలిసి హైస్కూల్ లో సందడి చేసిన మంత్రి ఫరూక్---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07– రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణం గుర్రాల పేట నందు ఉన్న కాదర్ బాద్ నరసింగరావు స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఫరూక్ కు స్వాగతం పలికారు . తల్లితండ్రులకు నమస్కరిస్తూ, విద్యార్థులకు అభివాదాలు చేసిన మంత్రి ఫరూక్ .. పాఠశాల పూర్వ విద్యార్థులైన డాక్టర్




సహదేవుడు , వెంకటేశ్వర్లు , మిద్దె ఉసేని , సభకు పరిచయం చేసి సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా తల్లిదండ్రుల చేత.. ప్రతిజ్ఞ చేయించిన అధ్యాపకులు, పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మీటింగ్ కి ముందు పాఠశాలను సందర్శించి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నేను చదువుకున్న పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని నా చిన్ననాటి జ్ఞాపకాలు నాకు గుర్తుకొస్తున్నాయని మంత్రి ఫరూక్ తెలిపారు . చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన అవసరమని.. అలాంటి విద్యను పూర్తిస్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మనందరం కూడా మారాలని, ఆడపిల్లలను తక్కువ చేసి చూసే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. ఆడపిల్లలు జీవితంలో ఎలాంటి పరిస్థితులైనానైనా ఎదుర్కొని, చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి చెరుకునెలా అధ్యాపకులు, తల్లిదండ్రులు తీర్చిదిద్దుతూ.. వారిని ప్రోత్సహించాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది. మెగా పేరెంట్స్ ఉపాద్యాయుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎంఈఓ , హెచ్ఎం , ఉర్దూ డిఐ , వన్ టౌన్ , ట్రాఫిక్ సిఐలు , వైద్యులు , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాఠశాల అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులపై సకాలంలో స్పందించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, డిసెంబర్ 07:– కోర్టు కేసులకు సంబంధించి సకాలంలో స్పందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు...శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లా ఆఫీసర్స్ తో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులకు సంబంధించి జాప్యం ఉ ఒడకూడదని,నిర్దేశించిన నియమ నిబంధనల మేరకు సకాలంలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..కోర్టు కేసులను పర్యవేక్షణ చేసేందుకు డివిజనల్ స్థాయిలో లైజన్ అధికారులను నియమించాలని ఆర్డీఓ లకు కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. కోర్టు నుండి కేసులకు సంబంధించి హాజరు కావాలని తహసిల్దార్ లకు నోటీసులు జారీ చేసిన సందర్భాల్లో ఖచ్చితంగా కోర్టుకి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే సమావేశం నుండి ఖచ్చితంగా ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు, తహసీల్దార్లు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... అదే విధంగా రెండు వారాలకు ఒకసారి డివిజన్ స్థాయిలో లా ఆఫీసర్ల సమావేశం నిర్వహించే విధంగా ఆర్డీఓ లకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... శాఖల వారీగా ఉన్నటువంటి కేసుల వివరాలను సంబంధిత శాఖల అధికారులకు ముందుగానే అందచేయాలని కలెక్టర్ జీపీ, ఏజీపీ లను ఆదేశించారు.. కోర్టు కేసులకు సంబంధించి సమాచారం లోపం లేకుండా ఆర్డీఓ, జీపీ, ఏజిపి, జిల్లా అధికారులు, తహసీల్దార్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డి ఆర్ ఓ ను ఆదేశించారు.. అనంతరం కర్నూలు జిల్లా కోర్టు జిపి ఆనంద రావు, ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి, ఎమ్మిగనూరు కోర్టు ఏజిపి, ఆదోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి, పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి లతో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ తదితర కేసుల వివరాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు జిల్లా కోర్టు జిపి ఆనంద రావు, ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి, ఎమ్మిగనూరు కోర్టు ఏజిపి, ఆదోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి, పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి లు, సి సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు..

## ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి..




విభారే న్యూస్ డిసెంబర్ 07 ఎమ్మిగనూరు. ఎమ్మిగనూరు ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ తో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. స్కూల్ , కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీఐ



విభారే న్యూస్ డిసెంబర్ 07 ఆదోని..ఆదోని పట్టణంలోని అమరావతి నగర్లోని ప్రభుత్వ హై స్కూల్లో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే కార్యక్రమంపై ట్రాఫిక్ సీఐ గంట సుబ్బారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రమాణం చేయించి గంజాయి, హెరాయిన్, కోకెయిన్ మొదలగు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ తెలిపారు. బాగా చదువుకొని మంచి మార్గంలో నడవాలని, అలాగే మీతల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.

## ఆదివారం సప్తమి సందర్భంగా సూర్య నారాయణ స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు..

విభారే న్యూస్ డిసెంబర్ 07 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో నేడు భాను సప్తమి సందర్భంగా శ్రీసూర్య నారాయణ స్వామి వారికి విశేషంగా అరుణపారాయణ రుద్ర అభిషేకం జరుగును.ఏ రోజు అయితే ఆదివారం సప్తమి తిథి కలిసి వస్తుందో ఆరోజు భాను సప్తమి అంటారు .దానినే విజయ సప్తమి లేదా కళ్యాణ సప్తమి అంటారు.భాను సప్తమి రోజు చేసే సూర్య ఆరాధన అత్యంత ఫల ప్రదము విద్య వ్యాపార అభివృద్ధి జరుగుతుంది.నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది అవివాహితులకు వివాహం అవుతుంది సంతానం కలుగుతుంది మనశ్శాంతి లభిస్తుంది .భాను సప్తమి సూర్యుడికి సంబంధించిన పర్వదినం ఆ రోజున చేసే పూజ,దాన,జప,హోమ ఫలం విడి రోజులలో చేసిన ఫలితం కంటే లక్ష రెట్లు ఎక్కువగా ఫలితం లభిస్తుంది.ఈ పూజలు అనంత కోటి ఫలితాలను ఇస్తాయి.అభిషేక సంకల్పం :-116/-అభిషేకం:- 1116/-హోమ సంకల్పం:-116/-ప్రధాన హోమం 3500/- సంప్రదించిన నెం:9550106332దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777ఆఫీసు ల్యాండ్ ఫోన్ నంబరు:08518-234388

## తెరమీదకు రమణ ఆరాచకాలు

శ్రీకాకుళం, డిసెంబర్ 7, ఆంధ్రా రాజకీయాల్లో మరో అంశం సంచలనంగా మారింది. శ్రీకాకుళం జిల్లాలో ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవస్థాపకుడి ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఈ వ్యవహారంపై వైఎస్సార్సీపీ సంచలన ఆరోపణలు చేసింది. బసవ రమణ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి అనుచరుడని ఆరోపించింది. ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవస్థాపకుడు బసవ రమణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఆర్మీ కాలింగ్ సెంటర్ పేరుతో విద్యార్థులను చిత్ర హింసలకు గురిచేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. ఈ వ్యవహారం ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకుంది. తాజాగా ఈ అంశంపై వైఎస్సార్సీపీ సంచలన ఆరోపణలు చేసింది. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అనుచరుడి ఘరానా మోసం బట్టబయలు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ అనే సెంటర్‌ను స్థాపించి.. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ.. ఒక్కొకరి దగ్గర నుంచి రూ.5-10 లక్షల వరకూ బసవ రమణ వసూళ్లకు పాల్పడ్డాడు. శిక్షణ పేరుతో సెంటర్‌కి వచ్చిన అమ్మాయిల గదుల్లో సీక్రెట్ కెమెరాలు పెట్టి వీడియోలు రికార్డ్ చేశాడు.

## మలుపులు తిరుగుతున్న వివేక కేసు

కడప, డిసెంబర్ 7, వైఎస్ వివేకానందరెడ్డి కేసు అనేక మలుపులు తిరుగుతోందా? ఒకేసారి సుప్రీంకోర్టులో ఎందుకు రెండు పిటిషన్లు దాఖలు అయ్యాయి? నిందితులు మళ్లీ జైలుకి వెళ్లడం ఖాయమా? న్యాయస్థానం తీర్పు ఏ విధంగా ఉండబోతోంది? ఇవే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితుడిగా భావిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది వైఎస్ సునీత. శుక్రవారం ఆ పిటీషన్ సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందుకొచ్చింది. దీనిపై విచారణ జరిగిన సుప్రీంకోర్టు, సీబీఐతోపాటు భాస్కర్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది.భాస్కర్ రెడ్డి తరపున వాదనలు ఏ విధంగా ఉండబోతున్నాయి. అనారోగ్య సమస్యలు చూపిస్తూ న్యాయస్థానం నుంచి బెయిల్ పొందారు భాస్కర్‌రెడ్డి. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ ఇదే వరకే సీబీఐ, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో ఆయన బెయిల్ రద్దుపై రెండు పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.మరోవైపు వివేకానంద కేసును ఏపీ సర్కార్ దర్యాప్తు చేస్తోంది. ముఖ్యంగా ఒకప్పటి వివేకా పీఏ కృష్ణారెడ్డిని పోలీసులు విచారించారు. ఆయన చెప్పిన విషయాలను రికార్డు చేశారు. ఆ తర్వాత ఈ కేసులో మరో నలుగురు జగన్ బావమరిది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డితోపాటు అవినాష్ బాబాయ్ మనోహర్ రెడ్డి, తమ్ముడు అభిషేక్ రెడ్డి, వైఎస్సార్ ట్రస్టు ఛైర్మన్ జనార్ధన్ రెడ్డిలకు నోటీసులు జారీ చేశారు పోలీసులు.గురువారం విచారణకు రావాలని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఆయా వ్యక్తులు డుమ్మా కొట్టారు. దీంతో పోలీసులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. గతేడాది డిసెంబర్‌లో కృష్ణారెడ్డి ఫిర్యాదుతో వివేకా కూతురు, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు నమోదు అయ్యింది. అయితే కొద్దిరోజుల కిందట ఈ కేసు విచారించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం, ఆపై నోటీసులు జారీ చేయడం చకచకా జరిగింది.

## ఫైల్స్ రెడీఅవుతున్నాయి...

### రుషికొండ నుంచి అనంత వరకు

గుంటూరు, డిసెంబర్ 7, ఐదేళ్ల వైసీపీ పాలనలో అడ్డూఅదుపు లేకుండా కబ్జాలు, సెటిల్‌మెంట్లు, వసూళ్ల దందా నడిచిందంటున్నారు కూటమి నేతలు. తాడేపల్లిలో మకాం వేసి చక్రం తిప్పిన పెద్దల నుంచి గల్లీ నేతల వరకు అందరి అరాచకాల ఫైల్స్ రెడీ చేస్తున్నామని అంటున్నారు. సిట్ దర్యాప్తు మొదలుపెట్టి..అందరికీ లెక్క పెట్టి మరీ వడ్డీతో సహా గట్టిగానే ఇచ్చి పడేస్తామని అంటున్నారు. గన్ చూపించి ఆస్తులు రాయించుకున్నారన్న ఆరోపణల నుంచి.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కబ్జాలు, దందాలు చేసిన కిందిస్థాయి నేతల వరకు అందరి లెక్కలు తీస్తున్నామంటోంది ప్రభుత్వం. ఎంత విధ్వంసం జరిగిందో త్వరలోనే ప్రజల ముందు వాస్తవాలను పెడుతామంటున్నారు లీడర్లు.ఐదేళ్లలో జరిగిన అక్రమాలు, ఆక్రమణల గుట్టు రట్టు చేసేందుకు..సీఎం ఆదేశాలతో రెండు నెలల కిందటే విజిలెన్స్ విభాగం రంగంలోకి దిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వెళ్లి..ఇతర విభాగాల అధికారులతో కలిసి..కబ్జాలు, దందాల లెక్కలపై విజిలెన్స్ సిబ్బంది ఆరా తీశారట. రెండు నెలల పాటు ఫీల్డ్ వర్క్ చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇన్ డిటేయిల్ దర్యాప్తు కోసం సిట్‌ను నియమించి బాధితులకు న్యాయం చేయాలని భావిస్తోందట ప్రభుత్వం.అధికార అండతో మాఫియా తరహా డీల్స్ జరిగాయట. రాష్ట్రస్థాయిలో గనులు, పోర్టులు, డిస్టిలరీలు, సెజ్‌లు, హోటళ్లు, రిసార్టులు..ఇలా ఒక్కటేమిటి..ఎక్కడ ఆదాయం ఉంటే అక్కడ అడుగు పెట్టి..అసలు వాటాదారులను, యజమానులను తరిమేశారన్న ఆరోపణలున్నాయి. ఇక జిల్లాస్థాయిలో కూడా ఎక్కడికక్కడ వైసీపీ నేతలు తమ అనుచరగణంతో చెలరేగిపోయారట. భూకబ్జాలు, దందాలతో జనాలను హింసించారట.కూటమి ప్రభుత్వానికి వందలూ, వేల సంఖ్యలో ఫిర్యాదుదారులు రావడంతో ఆరా తీస్తే ఒక్కో దారుణం బయటపడుతోందట. అప్పటి బాధితులందరికీ ఇప్పుడు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారట. వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి..బాధితులకు న్యాయం చేయడంతో పాటు..కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేసిన వాళ్లను వదిలిపెట్టొద్దని ఆర్డర్స్ ఇచ్చేశారట. విశాఖలో ప్రైవేటు భూముల ఆక్రమణ నుంచి అనంతపురంలో కియాకు బెదిరింపుల దాకా..చాలా అంశాలు విజిలెన్స్ రిపోర్టులో ఉన్నట్లు చెబుతున్నారు.రుషికొండ విధ్వంసం, గుడివాడ క్యాసినో, కాకినాడలో బియ్యం దందా, గోదావరి జిల్లాల్లో భూఆక్రమణ, గుంటూరులో ఆగడాలు..ఇలా క్రైమ్ ఫైల్స్ గోదాములే నిండిపోతున్నాయట. గ్రామస్థాయి భూకబ్జాల నుంచి రాష్ట్రస్థాయిలో జరిగిన అరాచకాలు..దందాల తీరు, తీవ్రత చూసి ఉన్నతాధికారులే షాక్ అయినట్లు తెలుస్తోంది. కళ్లుతిరిగేలా సాగిన ఈ క్రైమ్‌పై సినిమా తీస్తే పది సీక్వెల్‌లూ కూడా సరిపోవనట. సీరియల్ తీయాలంటే వందల ఎపిసోడ్లు కావాలని, వెబ్ సిరీస్ అయితే ఎన్ని సీజన్లు తీసినా అరాచకం ఫైల్స్ మాత్రం కొలిక్కిరాదంటున్నారు. సిట్ దర్యాప్తు స్టార్ట్ చేసి ఒక్కో జిల్లాలో ఒక్కో నేత వ్యవహారం ఏంటో త్వరలోనే బయటపెట్టబోతున్నారట.

## మంత్రులకు హాఫ్ ఇయర్లీ పరీక్షలు...

విజయవాడ, డిసెంబర్ 7,కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులకు అర్థసంవత్సరపు పరీక్షలు ముగుస్తున్నాయి. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి కానుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు దానిపై సహజంగానే ప్రజల్లో భారీ అంచనాలు ఉంటాయి. నిర్ణీత కాలం సర్కారుపై ప్రజలు సానుకూల ధోరణితోనే ఉంటారు. అయితే ఇప్పుడు మంత్రుల హనీమూన్ పీరియడ్ పూర్తవుతుంది. ఆ క్రమంలో మంత్రుల ప్రోగ్రెస్‌పై సీఎం చంద్రబాబు రిపోర్ట్ కోరారంట. దాంతో మంత్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయంట. ఈ ఆరు నెలల పరీక్షల్లో పాస్ అయ్యేది ఎవరు?ఏపీలో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి డిసెంబరు 12తో ఆరు నెలలు నిండుతున్నాయి. అంటే హనీమూన్ కంప్లీటెడ్ అన్న మాట. ఏ ప్రభుత్వం మీద కొత్తగా ఏర్పడినప్పుడు ప్రజల అంచనాలు, ఆశలు భారీగానే ఉంటాయి. తొలి ఆరు నెలలు ఆశావహ దృక్పథంతో ఎదురుచూస్తారు. ప్రభుత్వ పనితీరును సానుకూల ధోరణిలోనే చూస్తూంటారు.అయితే తర్వాత పాలన ఎలా సాగుతుంది అన్నది ప్రజలు కూడా రివ్యూస్ చేస్తారు. ప్రజల రివ్యూస్ ఎలా ఉన్నా ప్రభుత్వ పెద్దలు కూడా తమ వంతు సమీక్షలు ఎప్పటికపుడు చేసుకుంటూ ఉంటారు. ఆ విషయంలో రాజకీయంగా ఢక్కామెక్కీలు తిన్న చంద్రబాబుకు ఎవరూ చెప్పాల్సిన అవసరం అయితే లేనే లేదు అని అంటున్నారు. ఆయన ప్రజల నాడిని ఎప్పటికపుడు పట్టుకోవడానికే చూస్తూంటారన్న అభిప్రాయం ఉంది.అదలా ఉంటే సీఎం చంద్రబాబు కేబినెట్ లో ఆయన కాకుండా 24 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో అరడజను మంది తప్ప అంతా కొత్త ముఖాలే ఉన్నారు. అందుకే బాబు మంత్రుల పనితీరు మీద ఎప్పటికపుడు అధ్యయనం చేస్తున్నారు. తనదైన పద్ధతిలో రివ్యూస్ రెడీ చేయించుకుంటూ నివేదికలను తెప్పించుకుని వారికి తగిన సూచనలు చేస్తూ వస్తున్నారు.ఇక తాజాగా నిర్వహించిన కేబినెట్ సమావేశంలోనూ మంత్రులకు సీఎం దిశా నిర్దేశం చేసినట్లుగా తెలుస్తోంది. ఆరు నెలల పాలన ముగుస్తున్న నేపథ్యంలో ప్రతీ మంత్రి తన శాఖ పరిధిలో పనితీరు మీద నివేదికలు ఇవ్వాలని చంద్రబాబు అడిగారంట. అలాగే ఆయా శాఖల పరిధిలో వ్యవహారాలు, మంత్రుల పనితీరుపై తనదైన పద్ధతిలో సర్వేలు చేయిస్తూ నివేదికలు తెప్పించుకుంటున్నారంట. వాటినన్నిటినీ క్రోడీకరించి మంత్రులకు రానున్న రోజులలలో పనితీరుని మెరుగుపరచుకోవడానికి సూచనలు ఇస్తారని అంటున్నారు.మొత్తం మంత్రులలో కొందరు మాత్రమే తమ శాఖలలో పట్టు సాధిస్తున్నారని అంటున్నారు. మరి కొందరు నెమ్మదిగా గాడిలో పడుతున్నారన్న అభిప్రాయం ఉంది. కొందరు మంత్రులు మాత్రం ఇంకా ఏ, బీ, సీ, డీలో దశలోనే ఉండి అవగాహన పెంచుకోవడానికి చూస్తున్నారంట. దీంతో ఆరు నెలల పాలన పూర్తి అవుతున్న నేపథ్యంలో చంద్రబాబు మంత్రుల విషయంలో కాస్త సీరియస్ గానే వ్యవహరిస్తారంటున్నారు.ప్రభుత్వం పనితీరు అన్నది మంత్రులు ఎమ్మెల్యేల పనితీరు మీదనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుకే బాబు పదే పదే మంత్రులను తమ పనితీరుని మెరుగుపర్చుకోవాలని సూచిస్తున్నారుూఔఇ . ఏ మాత్రం తేడా వచ్చినా ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఆ క్రమంలో హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్‌లో మంత్రుల ప్రోగస్ రిపోర్టులు ఎలా ఉంటాయో చూడాలి.

## భార్గవరెడ్డిపై 13 కేసులు...

ఒంగోలు, డిసెంబర్ 7, సోషల్ మీడియా పోస్టింగ్స్ వ్యవహారంలో పెద్ద తలకాయలు భరతం పట్టేందుకు సిఐడి సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సోషల్ మీడియా పోస్టింగుల వివాదంలో పలువురిని అరెస్టు చేసినా ఎటువంటి ఫలితం లేదని భావిస్తున్న సీఐడీ తెర వెనుక పాత్రధారులపై దృష్టి సారించింది. అసలు సోషల్ మీడియా పోస్టింగ్స్ వ్యవహారంలో తెర వెనుక ఉన్న పెద్దలు ఎవ్వరన్న దానిపై ఆరా తీస్తుంది. ఆ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డి పేరు ఫోకస్ అవుతుంది.సోషల్ మీడియా పోస్టింగుల వివాదంలో వైసీపీ రాష్ట్ర ఇన్చార్జ్ సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియా వ్యవహారాలు పర్యవేక్షించిన సజ్జల భార్గవ్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వైసీపీ తరపున కీలక పాత్ర పోషించిన ఆయనపై వరుసగా రాష్ట్రంలో కేసులు నమోదు అవుతున్నాయి. ఏపిలో ఇప్పటి వరకు నమోదైన ఎనిమిది కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం భార్గవరెడ్డి ప్రయత్నిస్తున్నారు. హైకోర్టును ఆశ్రయించిన ఆయన తాజాగా ఇదే కేసుల్లో సుప్రీంకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు.అయితే సజ్జల భార్గవరెడ్డి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలంటూ స్పష్టం చేసింది. ఆ పిటిషన్లను హైకోర్టు ఎల్లుండి విచారించనుంది. మరోవైపు రోజుకి రోజుకి రాష్ట్ర వ్యాప్తంగా భార్గవ్ రెడ్డిపై కేసులు నమోదు అవుతున్న సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు 13 పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదయ్యాయి. సోషల్ మీడియా పోస్టింగ్ వ్యవహారంలో భార్గవ్ రెడ్డి సూత్రధారని పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సజ్జల భార్గవరెడ్డి ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలను నియమించి ఎడిటెడ్ ఫోటోలు, మార్ఫింగ్ వీడియోలు, బూతు కంటెంట్‌తో పోస్టింగులు పెట్టించారని రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భార్గవ్ రెడ్డి అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. తన న్యాయవాదువలతో ముందస్తు బెయిల్ కోసం పిటీషన్లు వేయిస్తున్నారు. అతని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా పోస్టింగ్ వ్యవహారాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో పోస్టింగ్స్ వ్యవహారంలో తెరవెనక సూత్రధారులు, పాత్రధారులు ఎవరు అనే కోణంలో సీఐడీ దర్యాప్తు చేస్తోంది. భార్గవ్ రెడ్డి ఆచూకీలు లభ్యం

కాకపోవడంతో ఆయన పైన లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకున్నారు.మరోవైపు భార్గవ్ రెడ్డి ఆచూకీ కోసం వైసీపీ నేతలు, సజ్జల సన్నిహితులను, భార్గవ్ డ్రైవర్‌తో పాటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా పని చేస్తున్న వారందరినీ పిలిచి పోలీసులు విచారిస్తున్నారు . ఇప్పటికే 50 మందికి పైగా సోషల్ మీడియా కార్యకర్తలపై సిఐడి కేసు నమోదు చేసింది. వారిని విచారించి వారి వివరాలు నమోదు చేసుకొని, వారి బ్యాంకు ఖాతాలను పరిశీలించడంతో పాటు, ఎవరు ఈ పోస్టింగులు వ్యవహారంలో ఉన్నారు , ఎవరి ఆదేశాలతో సోషల్ మీడియా వేదిక పోస్టులు పెట్టారు. మార్ఫింగ్ ఫోటోలు ఎవరు ఇచ్చారు, ఎడిట్ చేసిన వీడియోలను ఎవరు పంపారు అని ఆరా తీస్తున్నారు.అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల సోషల్ మీడియా పోస్టింగ్స్ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మరింత అలెర్ట్ అయిన పోలీసులు సజ్జల భార్గవ్ కోసం గాలింపు ముమ్మరం చేశారు . మరి ఈ వ్యవహారంలో అతనికి హైకోర్టులో ఊరట లభిస్తుందో? లేకపోతే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందో? చూడాలి.

## పవన్ పై విజయసాయి ప్రశంసలు

విజయవాడ, డిసెంబర్ 7, (న్యూస్ పల్స్)పవన్ ను ఒక నాయకుడిగా కూడా గుర్తించేవారు కాదు వైసిపి నేతలు. చాలా తేలిగ్గా తీసుకునేవారు. చులకనగా మాట్లాడేవారు. అటువంటిది ఇప్పుడుచాలా గౌరవంతో మాట్లాడుతున్నారు.నిన్నటి వరకు వారి దృష్టిలో పవన్ కళ్యాణ్ ఒక ఫెయిల్యూర్ నాయకుడు. రెండు చోట్ల ఓడిపోయిన అసమర్ధ నాయకుడు.రాజకీయ అజ్ఞాని. ప్యాకేజీ స్టార్. మూడు పెళ్లిళ్లు చేసుకున్న వాడు.. ఇలా అన్నది ఎవరో తెలుసు కదా. పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు వైసీపీ నేతలు . అయితే ఇప్పుడు అదే పవన్ ను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఇటీవల పవన్ ను ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు, ట్వీట్స్ చూస్తుంటే వైసీపీ నేతలు అభిప్రాయాలను మార్చుకున్నట్లు కనిపిస్తోంది. వైసిపి ముఖ్య నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశిస్తూ తాజాగా చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. జాతీయస్థాయిలో ఉన్న పాపులారిటీ, వయస్సును పరిగణలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని లీడ్ చేసే సామర్థ్యం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉందంటూ విజయసాయిరెడ్డి ట్విట్ చేశారు. యువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు 75 ఏళ్ల వ్యక్తి సారథ్యం వహించడం సరికాదంటూ పరోక్షంగా చంద్రబాబు నాయుడు పై సెటైర్లు వేశారు. ఏపీలోని ఎన్డీఏ పార్టీ నేతల్లో అత్యంత ఆదర్శనీయమైన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని.. రాష్ట్రానికి నాయకత్వం వహించేందుకు కూటమి పార్టీ నేతల్లో పవన్ సరైన వ్యక్తి అని నమ్ముతానంటూ సాయి రెడ్డి ఈ ట్వీట్ చేశారునిన్ననే ఢిల్లీ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రశంసలతో ముంచేస్తారు విజయసాయిరెడ్డి. కాకినాడ పోర్టు వాటాదారుడు నుంచి బలవంతంగా వాటాలను సేకరించారని బాధితుడు విజయసాయిరెడ్డి పై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో సిఐడి లుకౌట్ నోటీసులు జారీచేసింది. విదేశాలకు వెళ్ళిపోకుండా ఉండేందుకు ముందస్తుగా నోటీసులు ఇచ్చింది. ఈ తరుణంలోనే విజయసాయిరెడ్డి ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. అయితే ఆయన సడన్ గా పవన్ కళ్యాణ్ భజన మొదలుపెట్టడం విశేషం.అయితే ఒక్క విజయసాయి రెడ్డి కాదు.. మాజీ మంత్రి పేర్ని నాని సైతం పవన్ కళ్యాణ్ పై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకోవడం పై పవన్ కళ్యాణ్ గురించి నాని ప్రశంసలు కురిపించారు. అయితే పేర్ని నాని వ్యాఖ్యలలో ప్రశంసలతో పాటుగా సెటైర్లు కూడా ఉన్నాయి. తన శాఖ కాకున్నా తనిఖీలు చేస్తున్న పవన్ కళ్యాణ్ ను అభినందించారు. అదే సమయంలో ఒక్క షిప్ పరిశీలనకే పరిమితం కావడాన్ని తప్పు పట్టారు. అయితే ఎప్పుడు పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై, ఆయన వ్యక్తిగత జీవితం పై మాట్లాడే వైసిపి నేతల తీరులో మార్పు రావడం విశేషం.

## కుంభ మేళా కు ఆహ్వానం పలుకుతున్నాం..

### ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య

విజయవాడ,బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కు ఘన స్వాగతం పలికారు.బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో బిజెపి నేతలు స్వాగతం పలికారు. ఈసందర్భంగా బిజెపి నేతలు ను ఉద్దేశించి ప్రసంగించారు .తొలి సారిగా ఆంధ్రప్రదేశ్ కి వచ్చాను. దుర్గా మాత అంటే శక్తి మాతను దర్శనం చేసుకున్నానని ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య భాషణ చేస్తూ ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా అభివృద్ధి పరుగు లు పెడుతుందన్నారు.పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల స్థాయిలో బిజెపి జాతీయ స్థాయిలో బలం గా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సబ్ కా సాద్ నినాదం తో అభివృద్ధి పథం వైపు తీసుకుని వెళుతున్నారు 2047 వికసిత్ భారత్ లక్ష్యం గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తున్నారుమహా రాష్ట్ర లో మూడవ సారి అద్భుతమైన విజయాన్ని సాధించాం.ఏక్ హై తో సేఫ్ నినాదం మహా రాష్ట్ర ప్రజల్లో కి తీసుకొని వెళ్ళాం.కాంగ్రెస్ విమర్శలు ను ప్రజలు పట్టించుకోలేదు. ప్రయాగ రాజ్ లో మూడు నదులు గంగ యమున సరస్వతి నదుల సంగమం. 2025 జనవరి లో మహా కుంభమేళ నిర్వహిస్తున్నాం.40 కోట్ల మంది భక్తులు వస్తారు వారి కి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రజలను మహా కుంభమేళ కు ఆహ్వానం పలుకుతున్నాని అన్నారు.ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం అధ్యక్షత వహించారు. 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ తదితరులు పాల్గొన్నారు

## వైకాపా పథకం ప్రకారమే రేషన్ బియ్యం తరలింపు

కాకినాడ,గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు.. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ..రేషన్ బియ్యం అక్రమంగా తరలించడంలో ప్రధాన సూత్రధారి అప్పటి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అతని తండ్రి భాస్కర్ రెడ్డి, తమ్ముడు వీరభద్రారెడ్డిలు వీరికి అప్పటి సీఎం జగన్ సహకరించాడని రేషన్ బియ్యం అందించే వాహనాలు ద్వారా వీటిని సేకరించి విదేశాలకు తరలించి అక్రమ వ్యాపారాలు చేశారన్నారు. కాకినాడ నగరంలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అక్రమాలు, అరాచకాలు చేశారన్నారు. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని ద్వారంపూడి అధికారంలో ఉండగా అతనిపై ఏ విధమైన కేసులు పెట్టేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు...

## అమలాపురంలో సుబ్రహ్మణ్యశ్వర స్వామి షష్ఠి వేడుకలు

అమలాపురం,అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారిని దర్శనం

చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు. భక్తులకు ఆటంకలు లేకుండా అధికారులు క్యూ లైన్లు ఏర్పాటు చేసారు. ఉచిత లైన్లు, ప్రత్యేక దర్శనం లైన్లు ఏర్పాటు చేసారు. భక్తులకు దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు.

## అర్థం కానీ సుజనా అంతరంగం

విజయవాడ, డిసెంబర్ 7, ఏపీలో రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాలేదు. వైసీపీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు రాజీనామాతో ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. ఏపీలో కూటమి ఏకపక్ష విజయం సాధించడంతో.. ఇక్కడ రాజ్యసభ ఎన్నికలు సైతం ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. వైసీపీ 11 స్థానాలకే పరిమితం కావడంతో ఆ పార్టీకి చాన్స్ లేకుండా పోయింది. అయితే కూటమిలో రాజ్యసభ పదవుల ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.రోజుకో వార్త తెరపైకి వస్తోంది.టిడిపికి రెండు, బిజెపికి ఒకటి అన్నట్టు ప్రచారం జరుగుతోంది. టిడిపికి సంబంధించి బీద మస్తాన్ రావుకు మరోసారి ఛాన్స్ దక్కి అవకాశం ఉంది. ఇంకోవైపు కృష్ణయ్య బిజెపి వైపు వెళ్తుండడంతో ఆ పార్టీ తరపున మరోసారి నామినేట్ అవుతారని తెలుస్తోంది. ఇంకో పదవి టిడిపి నేత సానా సతీష్ కు ఇస్తారని సమాచారం. అయితే ఇప్పుడు తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. ఆయనే కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి.ఆయన సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కేంద్రమంత్రి కావాలన్నది ఆయన కోరిక. కానీ ఈసారి ఆ చాన్స్ లేకుండా పోయింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు సుజన. మంత్రి పదవి దక్కలేదు. ఒక సామాన్య ఎమ్మెల్యేగా మిగిలి పోవడంతో ఆయనలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. ఈ తరుణంలో అందర్నీ ఒప్పించి రాజ్యసభకు వెళ్లాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు సుజనా చౌదరి. రెండుసార్లు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. 12 సంవత్సరాలు పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 2022 వరకు అదే పదవిలో ఉన్నారు. కేంద్రమంత్రిగా కూడా వ్యవహరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడితో పాటు కేంద్ర మంత్రి కావాలన్నది సుజనా చౌదరి ఆలోచన. అయితే ఈసారి ఎమ్మెల్యే అయితే చంద్రబాబు సర్కార్లో మంత్రి పదవి పొందవచ్చు అని ఆలోచన చేశారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు ఛాన్స్ దక్కలేదు.అనవసరంగా ఎమ్మెల్యేగా పోటీ చేశానన్న బాధ ఆయనలో ఉంది. అందుకే ఇప్పుడు రాజ్యసభకు వెళ్లాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఆయన రాజ్యసభకు వెళితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.అదే జరిగితే ఉప ఎన్నిక అనివార్యం. అంత రిస్క్ చేసి వెళ్లగలరా అన్నది అనుమానం. అయితే చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు సుజనా చౌదరి. ఆయన పట్టు పడితే మాత్రం ఒప్పుకునే అవకాశం ఉంది.అయితే ఎప్పటికీ బిజెపి తరఫున కృష్ణయ్య పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. రెండో పదవి బిజెపికి టిడిపి వదులుకుంటుందా?అన్నది అనుమానమే. అటు రెండో పదవి పొందడంతో పాటు విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఉప ఎన్నికను ఎదుర్కోవడం అంత సామాన్యం కాదు. అందుకే సుజనా చౌదరి రాజ్యసభకు ఎంపిక అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి ఏం జరుగుతుందో తెలియాలి.

## ఎక్కువ రేటుకే ఆ భూములను కొన్నాను

తుని,కాకినాడ సెజ్ లో తాను మార్కెట్ రేటు కంటే ఎక్కువ ధరకే భూములు కొనుక్కున్నాను తప్ప.. ఏ రైతు నుంచీ లాక్కోలేదని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా వెల్లడించారు. కాకినాడ జిల్లా తునిలో మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపీలో ఉంటే భూములు కొనకూడదా అని తెలిపారు. దీనిపై బురద చల్లడం కోసమే ఎల్లో మీడియా కథనాలు రాస్తోందని ఆక్షేపించారు. సీఎం చంద్రబాబు అమరావతిలో, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ పిఠాపురంలో భూములు కొన్నారని మరి వారు ఏ రైతుల నుంచి ఆభూములు లాక్కున్నారని నిలదీశారు.

## శ్రీశైల దేవస్థాన అన్నప్రసాద వితరణకు భక్తుల విరాళం..



విభారే న్యూస్ డిసెంబర్ 07 శ్రీశైలం..శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవస్థానంలో ప్రతినిత్యం భక్తులకు జరిగే శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం గా రూ. 1,01,116/-లను కొవ్వూరి శ్రీనివాసులు హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07--విజ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి సమాజంలో మంచి గౌరవప్రదమైన స్థాయిలో ఉండేలా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. అకడమిక్ విద్యతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికి తీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదేనని ఆమె తెలిపారు. వార్షిక పాఠ్యాంశాలలో ఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్ధమయ్యే రీతిలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయాలన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులతో ఎలా ఉంటున్నారు, పాఠ్యాంశాలు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు మరింత పరిణితి చెందేందుకు, ప్రోత్సహించేందుకు అవసరమైన అంశాలను విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అభ్యాసన సామర్థ్యాలు, క్రీడలు, విద్యార్థులకు ఆసక్తి వున్న అంశాలను గుర్తించి భవిష్యత్తులో ఏ విధంగా మెరుగుపరచాలనే ఉద్దేశంతోనే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ తెలిపారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తమవుతోనే పిల్లల భవిష్యత్తు చక్కగా దిద్దబడుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని కలెక్టర్ అన్నారు. అనంతరం తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి కలెక్టర్ సహపంక్తి శుభదిన్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మల్లికార్జున, గ్రామ సర్పంచ్ రాజు, మండల కన్వీనర్ పాఠశాల పూర్వ విద్యార్థి ఎల్లా నాగయ్య, ఎంపీటీసీ వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్లో పాల్గొన్న సబ్ కలెక్టర్..

విభారే న్యూస్ డిసెంబర్ 07 ఆదోని..ఆదోని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో వెంకట రమణ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ విగ్రహంను అవమానించిన గుర్తు తెలియని దుండగులను శిక్షించాలి..



విభారే న్యూస్ డిసెంబర్ 07 ఎమ్మిగనూరు..శనివారం రోజు వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడలి నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అవమానించిన గుర్తు తెలియని దుండగులను శిక్షించాలని ఎమ్మిగనూరు పట్టణ సిఐకి వైయస్ఆర్ సిపి శ్రేణులు ఫిర్యాదు చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్ఆర్ సిపి వీరశైవ లింగాయత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, కౌన్సిలర్ నాగేషప్ప,ఎమ్మిగనూరు మండల ఎంపీపీ కేశన్న, కోటేకల్ సర్పంచ్ లక్ష్మన్న లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని గుర్తుతెలియని వ్యక్తులు అవమానించడం జరిగింది ఇలాంటి హేయమైన చర్యలను ఖండిస్తున్నాము మహనీయుల విగ్రహాలను అవమానించడం చాలా బాధాకరమని ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులను పోలీసు వారు వెంటనే పట్టుకుని విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మిగనూరు పట్టణ సిఐ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,మాజీ రాష్ట్ర షాప్ నెట్వర్క్ చైర్మన్ మాచాని వెంకటేష్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ యు కె రాజశేఖర్, కౌన్సిలర్లు ఖాసిం బెగ్, శివ ప్రసాద్,నీలకంఠ, ఇన్చార్జిలు మాధవస్వామి, సోమేశ్, చంద్రశేఖర్, వడ్డే వీరేష్,సయ్యద్ ఫయాజ్,అల్తాఫ్, గురువ మాభాష, గడ్డం అంజి,బసరకోడు రమేష్, డిష్ రఫిక్, హనీఫ్, షేక్ చాంద్, వినయ్ రెడ్డి, మల్లికార్జున, ప్రకాష్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, మల్లికార్జున,వీరారెడ్డి, చంద్రశేఖర్,నబి, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత నగర్ ప్రాథమిక పాఠశాల లో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం..



విభారే న్యూస్ డిసెంబర్ 07 కర్నూలు జిల్లా ప్రతినిధి..శనివారం ఉదయం రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల ప్రకారం గొందిపర్ల గ్రామం లోని వసంత నగర్ ప్రాథమిక పాఠశాల యందు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేయడం జరగింది. ఈ సమావేశం నకు ప్రత్యేక అధికారి గా భూ గర్భ జల శాఖ డిప్యూటీ డైరక్టర్ ఎం శ్రీనివాస రావు,ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ బి శ్రీనివాసులు, మాజీ ఏం పి టి సి నాగరాజు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం నకు పేరెంట్స్ కమిటి చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల లొ తల్లి తండ్రులు ఉపాధ్యాయులకు మధ్యన సమన్వయం ఏర్పడుటకు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు ఈ సమావేశం చాలా ఉపయోగ పడుతుంది. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తగు సూచనలు చేయవలెనని తద్వారా మా పాఠశాల అభివృద్ధి కి తగు చర్యలు తీసుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ తాను పాఠశాల అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ ముందు వరుస లో వుంటాను అని తెలిపారు. మాజీ ఏం పి టి సి నాగరాజు మాట్లాడుతు రాష్ట్రం లో విద్యాభివృద్ధి కొరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు అహర్నిశలు శ్రమించి కష్టపడుతున్నారు. గత ప్రభుత్వ హయం లో జరిగిన నష్టాలను పూడ్చటానికి ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకి ప్రకాష్ రావు మాట్లాడుతు గతం లో మోడల్ స్కూల్ గా వున్న ఈ పాఠశాల వచ్చే విద్యా సంవత్సరం లో మరల మోడల్ స్కూల్ గా మారుతుంది. తల్లి తండ్రులు మా పై నమ్మకం ఉంచి మీ పిల్లలను పాఠశాల కు పంపుతున్నారు. మీ నమ్మకం ను నిలబెట్టే విధంగా మా శాయశక్తుల కృషి చేస్తాం. మీ పిల్లలను క్రమం తప్పక పాఠశాల హాజరు అయ్యే విదంగా మీరు కృషి చెయ్యవలసిన అవసరం ఉంది. హాజరు తక్కువ అయితే తల్లికి వందనం డబ్బులు కూడా రావు. కాబట్టి హాజరు పెంచే దిశగా మీరందరూ మీ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపాలి అని కోరారు. వారికి హోలిస్టిక్ కార్డ్స్ గురించి వివరించడం జరిగింది. వారి పిల్లల కు సంబందించిన హోలిస్టిక్ కార్డ్స్ పంపిణీ చేయటం జరిగింది. తరగతి ఉపాధ్యాయులు పిల్లల ప్రగతి గురించివారికి వివరణ ఇవ్వడం జరిగింది. తల్లులకు తరగతి వారిగా రంగ వల్లి పోటీలు,తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు యందు విజేతలకు ముఖ్య అతిధులు బహుమతి ప్రధానం చేసారు. తదనంతరం తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులు విద్యార్థుల చే సహపంక్తి భోజనం తో కార్యక్రమం ముగిసింది.

## నేటి బాలలే రేపటి పౌరులు గా ఎదిగే ప్రదేశం విద్యాలయం.



పిల్లల చదువుపై ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి... సుబ్బారెడ్డి

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 7 పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం కార్యక్రమంలో భాగంగా శనివారం డోన్ పట్టణంలో పాతపేట లో జెడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్, కొత్తపేట లో గర్ల్స్ హైస్కూల్, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు. స్కూల్ లో తరగతి గదులను, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల వసతుల గురించి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూనేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో జరుగుచున్న తల్లి తండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పెద్ద పండుగ వాతావరణం నెలకొందని. పిల్లల చదువుకొని భవిష్యత్తులో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సెల్లో గేమ్ లు, టీవీ సీరియల్స్, సినిమాలు, ఎన్నో రకాల చెడు అలవాట్లు పిల్లల బుర్రల్లో నుంచి తొలగించాలని అన్నారు. ఇపుడు ఎక్కువ ఆకతాయిలు మత్తుకు బానిసలయ్యారని విద్యార్థులను ఇబ్బంది పెడితే మాకు కానీ పోలీస్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా పాతపేట జెడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ మరియు కొత్తపేట లోని గర్ల్స్ హైస్కూల్, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు 10వ తరగతి లో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు మొదటి బహుమతి 25,000/-, రెండవ బహుమతి 15,000/-,మూడవ బహుమతి 10,000 ఇస్తానని అన్నారు. విలువలు నేర్చుకున్న మానవత్వం కలిగిన మనుషులు గా నేటి బాలలే రేపటి పౌరులు గా ఎదిగే ప్రదేశం ఈ మన విద్యాలయం ఒక దేవాలయం లాంటిదిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్ ఉపాధ్యాయులు, అధికారులు, టిడిపి నాయకులు హాజరయ్యారు.





## తల్లి దండ్రులు పిల్లల పై నిఘా ఉంచాలి

--జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07-తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పిల్లల పై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని గుర్రాల పేట నందు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్. టీచర్స్ మీటింగు ఏర్పాటు చేశారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభం అవుతాయని. అలాంటీ చదువు ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా మేము ముందుకు వెళ్తున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా మత్తు వలన ఏది చెడు ఏది మంచి తెలుసుకునే సిచువేషన్ లో ఉండలేరని మత్తు వ్యసనం వల్ల ఎవరైనా మంచి చెప్పిన వారి మీదనే తిరగబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినిలను ఇబ్బంది పెడితే వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు . డ్రగ్స్ , మత్తు పదార్థాల గురించి ఎవరికైనా ఏమన్నా తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి వెంటనే తెలియజేయాలన్నారు .అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది. మెగా పేరెంట్స్ ఉపాద్యాయుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ , ఎంఈఓ , హెచ్ఎం , ఉర్దూ డిఐ , వన్ టౌన్ , ట్రాఫిక్ సిఐలు , వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి ది శకునిపాత్ర

-- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07-వైసీపీ నిర్వాహకం రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదని, చంద్రబాబు కన్నా పవన్ మేలు అని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అనడం సరికాదని, శకునిపాత్ర పోల్చించేలా విజయసాయి మాటాలున్నాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామం మజరా రామసముద్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి, గ్రామ దేవత సుంకులాపరమేశ్వరి ఆలయాల నిర్మాణాలకు గ్రామస్థులతో కలిసి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేళ్ళు రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, ఆ నష్టాన్ని పూర్చేందుకే రాష్ట్ర ప్రజలు ఎంతో



అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు నాయకత్వంకు అధికారం ఇచ్చారని బైరెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి నిధులు తెస్తూ వైసీపీ చెడగొట్టిన వ్యవస్థలను బాగుచేస్తున్న చంద్రబాబు పై విజయసాయి అవాక్కులు చెవాక్కులుగా మాట్లాడడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని బైరెడ్డి అన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**